307) రామక్రియ

ప॥ మగటిమిగలహనుమంతరాయ। దిగువపట్టణములోనిదేవ హనుమంత॥

చ॥ చక్కగా దోక చాచి జంగవెట్టి చేచాచి। అక్కజపుప్రతాపపుహనుమంతుడా।
రక్కసుల దునుమాడి రామునిదేవులకు। దిక్కై వుంగరమిచ్చినదేవ హనుమంత॥

చ॥ కీలు గంటు వేసుకొని కెరలి పిడికిలించి। ఆలకించేవు దిక్కులు హనుమంతుడా।
నేలకు మింటికి మేను నిండ బెరిగి యక్షుని। తీలుపడగొట్టినట్టిదేవ హనుమంతుడా॥

చ॥ తమితోడ దాసులను తప్పక కాచేనని। అమర నభయమిచ్చినహనుమంతుడా।
జమళి శ్రీవేంకటేశుసరసవూడిగానకు। తిమురుచు నుండేయట్టిదేవ హనుమంతా॥